క్లుప్తంగా

నేడు సమావేశం

లోకేశ్వరం: మండల కేంద్రంలోని లక్ష్మీకల్యాణ మండపంలో గురువారం ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు గడ్డం సుదర్శన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి కార్యకర్తలు సకాలంలో హాజరు కావాలని కోరారు.

'ఆరోపణలు అవాస్తవం'

ఖానాపూర్: అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల నుంచి తాము కమీషన్లు తీసుకుంటున్నామని సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చేసిన ఆరోపణలు అవాస్తవమని సీడీపీవో సరిత అన్నారు. బుధవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కేంద్రాల్లో పలు కార్యక్రమాల నిర్వహణ సమయంలో ఐఈసీ మెటీరియల్ ఏర్పాటు చేసుకోవాలని ప్రాజెక్ట్, సెక్టార్ సమావేశాల్లో తాము టీచర్లకు తెలిపాము.. తప్ప ఫ్లెక్సీల కోసం డబ్బులు వసూలు చేయలేదన్నారు. సమావేశంలో సూపర్‌వైజర్లు, సిబ్బంది ఉన్నారు.

అంబేద్కర్ జయంతి



జయంతిలో పాల్గొన్న నాయకులు

తానూరు: మండలంలోని బామ్నిలో బుధవారం అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. మాజీ సర్పంచ్ గంగాధర్, సాయినాథ్, హన్మాండ్లు, శంకర్, భగవాన్ రావ్ పటేల్, మౌలామియా, జాదవ్ నాందేవ్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ 67వ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. అర్చకులు రామకన్నన్, నవీణాచార్యులు ఉదయం నిత్య హోమం, పూర్ణాహుతి, బలిహరణ, అవబృత స్నానం తదితర పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఆమెడ శ్రీధర్, ఈట రవికిషన్, ధర్మకర్తల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

విగ్రహ ప్రతిష్ఠాపన

లక్ష్మణచాంద: మండలంలోని పీచరలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపనను మంగళవారం రాత్రి భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. బుధవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ ఈ మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న దాతలు

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన ఎనగందుల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం పట్టణంలోని శాంతినగర్ భారతీ భారత విద్యాలయంలో 1998–99లో తొమ్మిదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు స్పందించి తమ వంతుగా రూ.10వేలను జమ చేసి బాధిత కుటుంబీకులకు సాయంగా అందజేశారు. బాధిత కుటుంబ దీనస్థితిపై ఈనెల 8న 'ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు' శీర్షికన సాక్షిలో ప్రచురితమైన కథనానికి స్పందించి సాయం అందించినట్లు పేర్కొన్నారు. ఎండీ రైస్, ప్రశాంత్‌రెడ్డి, చంద్రశేఖర్ ఉన్నారు.

పనులు నాణ్యతతో చేపట్టాలి

కుంటాల: అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో పనులను నాణ్యతగా చేపట్టాలని పీఆర్ ఈఈ శంకరయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని విఠాపూర్ ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు, నీటి పథకాల పనులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పీఆర్ డీఈ సురేశ్, హెచ్ఎం సాయన్న, కార్యదర్శి కవిత ఉన్నారు.

నీటి ఎద్దడి నివారించాలి

ఖానాపూర్: మండలంలోని కోలాంగూడ పంచాయతీలోని కుసుంపూర్‌లో తాగునీటి ఎద్దడిని నివారించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి తొడసం శంభు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గ్రామానికి వెళ్లి నీటి సమస్యలను తెలుసుకున్నారు. 40 కుటుంబాలకు మిషన్ భగీరథ నీరు సక్రమంగా రావడం లేదని.. చేతిపంపు ద్వారా వచ్చే నీరు సరిపోవడం లేదని పేర్కొన్నారు. చందన్, దేవ్, సొంగుబాయి, శ్యామల తదితరులు ఉన్నారు.

లీకేజీలకు మరమ్మతు

ఖానాపూర్: పట్టణంలోని ఒకటో వార్డు పరిధి శాంతినగర్‌లో తాగునీటి పైపులైన్ లీకేజీకి బుధవారం మున్సిపల్ వైస్‌చైర్మన్ కావలి సంతోష్ ఆధ్వర్యంలో మరమ్మతు చేయించారు. భగీరథ పైప్‌లైన్ పగిలి నీరు వృథాగా పోతుండటంతో సిబ్బంది మరమ్మతు చేయించారు.

ఇంటర్ ఫలితాల్లో అదరగొట్టారు

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలలు, కేజీబీవీల్లో చదివిన విద్యార్థులు సత్తా చాటారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు అభినందించారు.



జె.సత్యపాల్



పి.పల్లవి



కె.రాజేశ్



ఎల్. అనుష్క



తేజస్విని



రేణుక



శ్రావణి

కుభీర్: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 92శాతం, ద్వితీయ సంవత్సరంలో 97శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సునీల్, అధ్యాపకుడు సంపత్ ఒక ప్రకటనలో తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో జె.సత్యపాల్ 961 మార్కులు, ఎంపీసీలో పి.పల్లవి 934, ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో కె.రాజేష్ 455 మార్కులు, లింగాపెల్లి అనుష్క 452 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

మామడలో..

మామడ: మండల కేంద్రంలోని కేజీబీవీలో ద్వితీయ సంవత్సరంలో 82 శాతం.. ప్రథమ సంవత్సరంలో 91 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం సీఈసీలో తేజస్విని 467 మార్కులు, ఎంపీహెచ్‌డబ్ల్యూలో రేణుక 466, శ్రావణి 466 మార్కులు సాధించినట్లు కేజీబీవీ ప్రత్యేకాధికారి జ్యోతి తెలిపారు.

లోకేశ్వరం మండలంలో..



మనుషా



ప్రవళిక



కార్తికేయ



శ్రావణి



మీర్జాసోఫియా బేగ్



జ్యోతి



రాజశ్రీ

లోకేశ్వరం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 81శాతం, ప్రథమ సంవత్సరంలో 68 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ప్రిన్సిపాల్ తుకారం తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 92 మంది పరీక్షలు రాయగా 75 మంది.. ప్రథమ సంవత్సరంలో 99 మంది పరీక్షలు రాయగా 68 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో మనుషా 913 మార్కులు, బైపీసీలో ప్రవళిక 852, సీఈసీలో మీర్జా సోఫీయాబేగ్‌కు 872.. ప్రథమ సంవత్సర ఎంపీసీలో కార్తికేయ 447 మార్కులు, బైపీసీలో శ్రావణికి 375, సీఈసీలో శివానికి 347 మార్కులు వచ్చినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

తానూరులో..

తానూరు: ఇంటర్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరంలో 67శాతం, ప్రథమ సంవత్సరంలో 73 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో సాయిశివాని 443 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో జ్యోతి 952 మార్కులు, బైపీసీలో రాజశ్రీ 918, సీఈసీలో పరివర్తన్ 908 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

దస్తురాబాద్ కేజీబీవీలో..

దస్తురాబాద్: మండల కేంద్రంలోని కేజీబీవీలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో 123 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వందశాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎస్‌వో తిరుమల తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎస్.రక్షిత 446, బైపీసీలో వి.మహిత 391 మార్కులు.. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో సీహెచ్.సౌమ్య 949 మార్కులు, బైపీసీలో పి.ప్రగతి కుమారి 937 మార్కులు సాధించినట్లు ఎస్‌వో పేర్కొన్నారు.

భైంసాలో ఉర్దూ కళాశాలలో..

భైంసాటౌన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉర్దూ మీడియం విద్యార్థులు సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో అదీబా నాజ్ 985 మార్కులు, బైపీసీలో ఆల్ఫినా బేగం 969, హెచ్ఈసీలో 931మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ జుఫిషాన్ తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో తుబా తాహ్రీన్ 453, బైపీసీలో ఆఫీరా తాజీన్ 431, హెచ్ఈసీలో అయేషా తబస్సుమ్ 453 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

ముధోల్‌లో..

ముధోల్: మండల కేంద్రంలోని టీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీ బాలుర కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరంలో 68 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 66 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో సీహెచ్.వినయ్ 433 మార్కులు, బైపీసీలో కె.నితిన్ 403 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 64మందికి గాను 55మంది ఉత్తీర్ణత సాధించారు. బైపీసీలో జి.క్రాంతిరతన్ 951మార్కులు, ఎంపీసీలో సీహెచ్ రఘు 931 మార్కులు సాధించారు.

లక్ష్మణచాందలో..



చంద్రశేఖర్



రక్షిత



హర్షియా

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో నడుపుతున్న సహకార జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 52శాతం, ప్రథమ సంవత్సరంలో 60 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు సిబ్బంది తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కందుల చంద్రశేఖర్ 935మార్కులు, రాథోడ్ అరుష్ 890, భీమలక్ష్మీ 835, పోతుగంటి శోభారాణి 762, కాశబోయిన నవదీప్ 630, బైపీసీలో కోడూర్ అమూల్య 775 మార్కులు, ఏదుల రాణి 762, గడ్డం నవ్య 778, బర్ల వైష్ణవి 718 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఉప్పు నందిని 353, శ్రీనిక 326 మార్కులు సాధించారు. వీరిని పలువురు అభినందించారు.

కేజీబీవీలో..

మండల కేంద్రంలోని కేజీబీవీలో మొదటి సంవత్సరంలో 84శాతం, ద్వితీయ సంవత్సరంలో 96 శాతం ఉత్తీర్ణ సాధించినట్లు ఎస్‌వో తెలిపారు.

ఇంటర్ రెండో సంవత్సరం బైపీసీలో రక్షిత 972 మార్కులు, హర్షియా 972, ఎంపీసీలో రాధిక 907, శైలు 852 మార్కులు, ఇంటర్ మొదటి సంవత్సరంలో బైపీసీలో శైలజ 400 మార్కులు, సాత్విక 395, ఎంపీసీలో రాఘవి 432, వెన్నెల 422, శ్రీనిధి 416 మార్కులు సాధించారు. వీరిని ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు భోజన్న, సవిత, అధ్యక్షులు నారాయణ, అధ్యాపకులు అభినందించారు.

నర్సాపూర్(జి) కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ



బి.రుచిత



డి.అనూష



ఎస్.అశ్విత



టి.నవ్యశ్రీ

నర్సాపూర్ (జి): మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాల విద్యార్థినులు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 93 శాతం..ద్వితీయ సంవత్సరంలో శతశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇన్‌చార్జి ఎస్‌ఓ వనిత తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో బి.రుచిత 448, బైపీసీలో డి.అనూష 433 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎస్.అశ్విత 974, బైపీసీలో టి.నవ్యశ్రీ 964 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

కుంటాల ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



అంకిత



శివనందిని



తేజస్విని



సంజన



కల్యాణి

కుంటాల: ఇంటర్ ఫలితాల్లో కుంటాల ఆదర్శ పాఠశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో 94 శాతం, మొదటి సంవత్సరంలో 72 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో పొట్ట అంకిత 974 మార్కులు, శ్రావ్య 955, గజ్జవ్వ 948, బైపీసీలో సౌమ్య 963, అశ్విని 958, ఐశ్వర్య 956, శివాని 410, ఎంఈసీలో శివనందిని 948 మార్కులు, లక్ష్మిప్రసన్న 943, శృతి 914, సీఈసీలో తేజస్విని 912, రిషిత 907, కల్యాణి 872, మొదటి సంవత్సరం ఎంపీసీలో కల్యాణి 444 మార్కులు, సౌమ్య 434, యోగిత 431, బైపీసీలో స్ఫూర్తి 424, రచన 416, శివాని 410, ఎంఈసీలో సంజన 426, హరిక 422, గంగోత్రి 388, సీఈసీలో వినాయక్ 383 మార్కులు సాధించారని తెలిపారు.

సారంగపూర్ మండలంలో...

సారంగపూర్: మండలంలోని జామ్ సాంఘీక సంక్షేమశాఖ బాలికల గురుకులంలో ప్రథమ సంవత్సరంలో 77మంది, ద్వితీయ సంవత్సరంలో 78 మంది పరీక్షలు రాయగా వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రమాకల్యాణి తెలిపారు. జామ్ కేజీబీవీలో మొదటి సంవత్సరంలో 95శాతం, ద్వితీయ సంవత్సరంలో 96శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ప్రత్యేకాధికారి అన్నపూర్ణ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 153మంది పరీక్షలు రాయగా 87మంది.. ద్వితీయ సంవత్సరంలో 161మంది పరీక్షలు రాయగా 107మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ మారుతి తెలిపారు.

సత్తా చాటిన 'వశిష్ట' విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

నిర్మల్‌రూరల్: ఇంటర్ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని వశిష్ట జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో నాగలక్ష్మి 987, ఎంపీసీలో అమత వర్షిని 980 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో కదం గంగోత్రి 430, ఎంపీసీలో అశ్వజిత్ 460 మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల డైరెక్టర్ సత్యనారాయణగౌడ్, సెక్రెటరీ సర్వోత్తంరెడ్డి, ప్రిన్సిపాల్ మహేశ్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో 'దీక్ష' ప్రతిభ



గంగోత్రి



సుహా ఫాతిమా



రాజు

నిర్మల్‌రూరల్: ఇంటర్ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని దీక్ష కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రథమ సంవత్సరంలో బైపీసీలో గంగోత్రి 437, సోహా ఫాతిమా 436, ఫైజా ఫర్మిల్ 433 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులు పొందినట్లు ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఎంపీసీలో ఐశ్వర్య 465, నీత 460, మౌనిక 457, కృష్ణ 455, రోహన్ 452 మార్కులు సాధించి ర్యాంకర్లుగా నిలిచారు. సీఈసీలో ఫరీన్ ఫాతిమా 469 మార్కులు, ఎంఈసీలో అమన్ 467, దేవిక 466 మార్కులు సాధించారు.

ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో రాజు 984 మార్కులు, శ్రావణి 979, శాఫినఖనం 973, శివకృష్ణ 972, బైపీసీలో శ్రీకాంత్ 980 మార్కులు, సుమిత్ 979, రింశా తహీం 971, సీఈసీలో జశోదా పురోహిత్ 926, పురాన్‌రాజ్ పురోహిత్ 914 మార్కులు సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, డైరెక్టర్ ప్రమోద్‌రావు, అధ్యాపకులు అభినందించారు.

భయపెడుతున్న మబ్బులు



ఈ ఫొటోలో కనిస్తున్న ఈరన్న అనే రైతు లోకేశ్వరం మండలంలోని ధర్మోర శివారులో నాలుగెకరాల్లో వరి సాగు చేశాడు. మరో 15రోజుల తర్వాత కోతకొచ్చేది. కానీ అకాల వర్షాలకు భయపడి ఎర్రబడక ముందే పంటను చైన్‌మిషన్‌తో కోయించాడు. ఇలా ఒక్క ఈరన్ననే కాదు చాలా మంది రైతులు భయపెడుతున్న మబ్బులను చూసి పంటలను ముందుగానే కోయిస్తున్నారు.



లోకేశ్వరంలో ఈదురుగాలులకు నేలవాలిన వరి

- రెండు రోజులుగా చిరుజల్లులు
- భయాందోళనలో జిల్లా రైతులు
- నష్టమని తెలిసినా.. ముందే పంటలను కోయిస్తున్న రైతులు

లోకేశ్వరం: ఆకాశంలో కమ్ముకుంటున్న మబ్బులు జిల్లా రైతుల గుండెల్లో గుబులు రేపుతున్నాయి. ఏ క్షణాన అకాల వర్షం, ఈదురుగాలులతో వర్షం కురిసి పంటలకు నష్టం చేస్తుందోమోనని కర్షకులు ఆందోళన చెందుతున్నారు. వారంరోజులుగా కురుస్తున్న చిరుజల్లులు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. 20 రోజుల కిందట కొన్నిచోట్ల కురిసిన వడగండ్ల వానలతో పంటలకు నష్టం వాటిల్లింది. మళ్లీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ హెచ్చరికలు చేస్తుండటంతో కొందరు రైతులు భయంతో ముందుగానే తమ పంటలను కోయిస్తున్నారు.

భయపడి కోయిస్తున్నారు..

వడగండ్ల వర్షం కురిస్తే గింజ కూడా చేతికి రాదనే భయంతో రైతులు పంట పచ్చిగా ఉండగానే ఎక్కువ వ్యయమైనా.. చైన్ మిషన్లతో వరి పంటను కోయిస్తున్నారు. జిల్లాలో యాసంగిలో లక్షా 25 వేల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా చాలా వరకు పంటలు నీరందక ఎండిపోయాయి. మొన్న కురిసిన వర్షానికి కొంత నష్టం వాటిల్లింది.



వట్టోలిలో బురదలో పొలం కోస్తున్న చైన్‌మిషన్

నాలుగు రోజుల కిందట కోయించా



20 రోజుల కిందటే కురిసిన వర్షంతో పంటలకు కొంత నష్టం వాటిల్లింది. ఇప్పుడు చేతికొచ్చే సమయంలోనూ మబ్బులు భయపెడుతున్నాయి. రాళ్లవాన పడితే గింజ కూడా దక్కదనే భయంతో నాలుగు రోజుల కిందట ఐదెకరాల్లో వరి పంట కోయించా.

– బోగ్గుట నర్సయ్య, ధర్మోర

గాలివానతో దెబ్బతిన్నాయి



వారం రోజులుగా ఆకాశంలో మబ్బులుండటంతో భయపడుతున్నాం. ఇప్పటికే గాలివానకు వరి, మొక్కజొన్న, జొన్న, నువ్వు పంటలు నేలకొరిగి దెబ్బతిన్నాయి. ఇప్పటకే కోసిన వరిధాన్యాన్ని తేమశాతం వచ్చేందుకు కల్లాల్లో ఆరబెడుతున్నా. కానీ ధాన్యం ఎండటం లేదు.

– నారాయణ్, మన్మద్

పంట ఎర్రబారిన తర్వాతే కోయాలి

పూర్తిగా ఎర్రబడక మందే వరిపంట కోయిస్తే నష్టం వాటిల్లుతుంది. పంట ఎండి గింజ పూర్తిగా ఎర్రబారిన తర్వాతే కోయించాలి. అకాల వర్షాలకు భయపడి రైతులు పూర్తిగా గొలుసు కాక ముందే పంట కోస్తుండటంతో చాలా వరకు గింజలు తాలు పోయే పరిస్థితి ఉంటుంది. కోతకు రాకముందే పంటలు కోసి నష్టపోవద్దు.

– అంజిప్రసాద్, జిల్లా వ్యవసాయాధికారి

'కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి'

ఖానాపూర్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు దయానంద్, మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్‌పాషా, పట్టణాధ్యక్షుడు నిమ్మల రమేశ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారికి పార్టీ ప్రచార సామగ్రిని అందజేశారు. సత్యనారాయణరెడ్డి, తోట సత్యం, అమానుల్లాఖాన్, జన్నారపు శంకర్, పరిమి సురేశ్, జహీర్ అహ్మద్, గంగనర్సయ్య, సత్యనారాయణ, లక్ష్మిపతిగౌడ్, సచిన్, సలీంఖాన్, ఖాజా, మీర్జాబేగ్, శేషాద్రి, సచిన్, రమేశ్ తదితరులు ఉన్నారు.

ఆదిలాబాద్ తరలిన బీజేపీ నాయకులు



ఎమ్మెల్యే రామారావ్ పటేల్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ వెళ్తున్న బీజేపీ కార్యకర్తలు

భైంసాటౌన్: ఆదిలాబాద్‌లో బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ నామినేషన్ నేపథ్యంలో బుధవారం భైంసా నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ నేతృత్వంలో బూత్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, పట్టణ కమిటీ సభ్యులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో ఆదిలాబాద్‌కు తరలివెళ్లారు. పట్టణ అధ్యక్షులు మల్లేశ్వర్, గంగాధర్ తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: బీజేపీ ఎంపీ అభ్యర్థి నగేశ్ నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమానికి బుధవారం మండలంలోని బీజేపీ కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. బీజేపీ మండల కన్వీనర్ జయసాగర్ రావు, ముధోల్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్‌కుమార్, సాయినాథ్ పటేల్, నల్ల రమేశ్ నినాదాలు చేస్తూ వెళ్లారు.

ఉపాధ్యాయుల శిక్షణలో వసతులు కల్పించాలి



వినతిపత్రం ఇస్తున్న నేతలు

నిర్మల్‌రూరల్: పార్లమెంట్ ఎన్నికల కోసం ఉపాధ్యాయులకు ఇచ్చే శిక్షణలో పూర్తి వసతులు కల్పించాలని ఎస్టీయూ ఆధ్వర్యంలో బుధవారం డీఈవో రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు భూమన్న యాదవ్ మాట్లాడుతూ చిన్నారులు ఉన్న ఉపాధ్యాయులు, గర్భిణులు, దివ్యాంగులు, పదవి విరమణకు దగ్గరగా ఉన్న ఉపాధ్యాయులకు విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఎండలు పెరుగుతున్నందున శిక్షణలో అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు రెమ్యూనరేషన్ పెంచాలని కోరారు. ఇందులో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

రథోత్సవం

మామడ: మండలంలోని పొన్కల్ గ్రామంలో శ్రీలక్ష్మీవేంకటేశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారం రథోత్సవం, హోమం నిర్వహించి గ్రామంలో శోభా యాత్ర చేశారు. వివిధ గ్రామాల భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.